# అనురాగంలో అపశ్రుతి

సింగరాజు రామచంద్రమూర్తి

ఇంట్లోకి ప్రవేశించిన కాశీపతి ప్రభాకరం ముఖాన కడ్డంగా ఉన్న పేపరు తీసి బల్లమీద పడేశాడు.

"మాఇంట్లో చంద్రహారం పోయిందిరా" అన్నాడు కూర్చుంటూ.

అంత అర్ధాంతరంగా ఆవార్త చెప్పడంతో అర్థంకాక తెల్లపోయాడు ప్రభాకరం.

"అలా చూస్తావేం? మాయింట్లో చంద్రహారం పోయిందిరా అంటే!" నిష్ఠురంగా అన్నాడు.

"దొంగలు పడ్డారా?"

"అటువంటిదేమీలేదు. పోయింది కూడా అదొక్కటే".

"ఎప్పుడు పోయింది?"

"ఆ రోజు ఉదయం నుంచి కనబడ్డంలేదు. అసలు పోయినందుకు పెద్ద గాభరా పడేవాళ్లం కాదు. కాని ఇటువంటివి జరగడం ఇది ఆరోసారి. అసహాయంగా పోతున్నా పట్టించుకోలేదు. ఏదివేసే వాళ్లను మొక్కుకు కేకలేసి వదిలేసే వాళ్లం ప్రస్తుతం పోయింది మా అమ్మ చంద్రహారం. ఆవిడ జ్ఞాపకార్థం మిగిలింది అదొక్కటే. అందులోను అదంటే అమ్మకి ప్రాణం అని నాన్నగారు అంటుంటారు"

"సాధారణంగా ఇదెవరిదగ్గర వుంటుంది"

"మాపెద్దచెల్లెలు శైలజ వేసుకుంటుంది. ఆ రోజు కూడా అలవాటు ప్రకారం స్నానానికి వెడుతూ అలమారులో పెట్టిందట. స్నానమయ్యేసరికి మాయమైంది. వెంటనే నాకు చెప్పింది. సరే నువ్వు చాలా రోజుల నుంచి డిటెక్టివ్ పనిచేయాలని ఉబలాట పడుతున్నావని నీ సలహా అడిగేందుకు వచ్చాను.

ప్రభాకరం మిత్రునివంక ఏకదిక్కుగా చూస్తున్నాడు. నిజానికి కాశీపతి వంటి వాడికి చంద్రహారం ఒక లెక్కలోది కాదు. సంవత్సరానికి వాళ్ళ ఆదాయం కేవలం పొలాల మీద అరవై వేల దాకా వస్తుంది. అదీగాక రెండు మూడు మేడలున్నాయి.

"ఇప్పుడేం చేదామంటావ్?" అర్థంకాక అడిగాడు ప్రభాకరం.

"బావుంది వరుస! నిన్ను సలహా అడిగేందుకు వస్తే!"

కాసేపు తీవ్రంగా ఆలోచించాడు. ఇటువంటి వాటిలో ఆలోచన లెక్కువున్నా అనుభవం తక్కువ. పైగా అభాసవుతుందేమోనని భయం!

"చూడు కాశీ! మన శక్తి వంచన లేకుండా ప్రయత్నిద్దాం. ఫలితం శూన్యమైతే మట్టుకు నన్ను నిందించకు. అయినా పోలీసు రిపోర్టు ఇవ్వటం మంచిదేమో?"

"మా యింటి వ్యవహారాల్లోకి పోలీసులు రావడం నాకిష్టం లేదు. నువ్వే ప్రయత్నించు. నా ఉద్దేశ్యంలో మా యింట్లో కొన్ని రోజుల పాటు నువ్వు ఉండడం మంచిదనిపిస్తోంది" అన్నాడు కాశీపతి.

"ఆ విషయాన్ని నీతో అనటం ఎలాగా అని ఇందాకటి నుంచి మథనపడుతున్నా. ఐతే ఒక షరతు"

"ఏమిటది?"

"మీవాళ్ళు ఎవరూ నన్నెరుగరు కాబట్టి నేను నీ ఫ్రెండునని పరిచయం చెయ్యి. నే వొచ్చిన ఉద్దేశం మటుకు బయట పడనీయకు చివరికి మీ ఫాదరుతోకూడా చెప్పకు."

"అలాగే వెడదాం పద!"

నాలుగు బట్టలు బ్యాగులో పెట్టుకొని నడిచాడు ప్రభాకరం.

* * *

"ఇతను నాస్నేహితుడు ప్రభాకరరావు నాన్నగారు! ఇక్కడేదో ఇంటర్వ్యూ వుంటే వచ్చాడు. నాలుగు రోజులుంటాడు."

"నాలుగు రోజులు కాకపోతే పది రోజాలుండండి ప్రభాకరరావుగారు. మీ స్వగృహంలా అనుకోండి." అని చుట్ట చుట్టుకోసాగారు గోపాలరావుగారు.

"ఇవాళ్టికి రెస్టు తీసుకో" అన్నాడు కాశీపతి.

"నో, నో ముందు ఆ విషయం వివరాలు కానీయాలి పద."

"సరే నీ యిష్టం" అని యిద్దరూ కలిసి లోపలికి వెళ్ళారు.

ఇదుగో యీ అలమారులో పెట్టింది. అది బాత్ రూం అని రెండూ చూపించాడు.

"ఇంట్లో ఎవరెవరుంటున్నారు"!

"మా ఫాదర్, చెల్లెళ్ళిద్దరు, వంట మనిషి నౌకరు, పని చేసే అమ్మాయి."

"అయితే ఆరోజున వీళ్లంతా యింట్లో ఉన్నారా?"

"మా నౌకరు పనుండి పొద్దున్నే వెళ్ళి పోయాడు. పనిమనిషి పొద్దున్నే ఇళ్ళూడ్చి వెళ్ళిపోతుంది. మా వాళ్ళ స్నానం చెయ్యటం పదకొండు దాటాక."

కాసేపు ఎవ్వరూ మాట్లాడలేదు. చివరికి కాశీపతి.

"ఎవరినైనా పిలవమంటావా?"

"వంట మనిషి ఎటువంటిది?"

"చాల నమ్మకమైనది. మా అమ్మ బతికి ఉన్నప్పటి నుంచి మాయింట్లోనే చేస్తోంది. తెల్లవారికట్ట వచ్చి రాత్రికి వెడుతుందిపిలవనా?

"అక్కర్లేదు పోదాం పద"

కాశీపతి సన్నగా నవ్వి "మా చెల్లెళ్ళని పరిచయం చేస్తానురా" అన్నాడు.

ప్రభాకరం లోపల కొద్దిగా ఖంగారు, వడిగా వెంట నడిచాడు.

మేడమీదికి వెళ్ళి గది తలుపు తట్టాడు కాశీపతి.

"రావచ్చు" సన్నగా మృదువుగా వచ్చింది అంగీకారం.

తలుపు తోసుకొని లోపలికి వెళ్ళారు.

సోఫాలో కూర్చుని తల వెనక్కి వాల్చి పెన్ను నోట్లో పెట్టుకుని ఆలోచిస్తోంది. ముందు లెటర్‌పాడ్ వుంది. కొత్త మనిషిని చూడగానే గబుక్కున లేచి సర్దుకుని కూర్చుంది.

"మాచెల్లెలు శైలజ ఎం.బి. ఫస్టుఇయర్... ఇతను నాఫ్రెండు ప్రభాకరరావు రేడియో ఇంజనీరు" పరిచయం చేశాడు.

"గ్లాడ్ టు మీట్ యు" అని నమస్కరించి తలొంచుకుంది.

ప్రతి నమస్కారం చేశాడు గాని మనిషి లోకంలో లేడు. గులాబి రంగు బుగ్గలు చెప్ప దగిన కళ్ళు ముగ్ధుడైపోయాడు ప్రభాకరం.

ఇద్దరూ మాట్లాడక పోవటంతో "ఇక వెడదాం రా" అని నేరుగా రెండో చెల్లెలి గదికి దారి తీశాడు కాశీపతి.

మంచం మీద బోర్లా పడుకున్న శాస్త్ర [illegible]

తన కొట్టుతూ, మాగజైను చదువుతోంది. పచ్చటి ముఖాన్ని కప్పలేని నల్లటి వెంట్రుకలు తెల్లటి దుప్పటి మీద పరచుకున్నాయి.''

చూసిన ప్రభాకరం "బంగారు బొమ్మ" అంటే యిలాగ వుంటుంది కాబోలునని విస్తుపోయాడు.

పరిచయాలయ్యాక "చదువుతున్నది" "ఫిల్మిండియానా రాధా" అనడిగాడు కాశీపతి.

"కాదన్నయ్యా "ఫేర్" అంది రాధ.

ఇద్దరూ బయటికొచ్చేశారు.

"మా శైళ్ళ బావున్నారు కదూ" అనడిగాడు హటాత్తుగా కాశీపతి.

ప్రభాకరం త్రుళ్ళిపడ్డాడు. నిజానికి ఏ అన్నగారూ అలా అడగడు.

"చాలా బావున్నారు" అన్నాడు సాధ్యమయినంత నిర్లిప్తంగా.

"ఈ కేసు విషయం తేల్చు ప్రభాకర్. ఫీజుగా నాకు బావ అవుదువుగాని. చాలారోజులనుంచి ఉంది నాకీ ఆలోచన."

• • •

రాత్రి భోజనాలయ్యాక గదిలోకి వెళ్ళిపోయాడు ప్రభాకరం. అనుమానించదగిన వారెవరూ కనబడలేదతనికి. సిగిరెట్టు వెలిగించి ఆలోచించడం మొదలు పెట్టాడు. పదకొండు కొట్టింది. అంతు పట్టలేదు. ప్రాణం విసిగి పడుకున్నాడు.

దగ్గర్లో తలుపు తీసిన చప్పుడయింది. గబుక్కున లేచి తలుపు ఓరగా తీసి చీకట్లోకి దృష్టి సారించాడు.

ఒక ఆకారం తలమీద ముసుగు వేసుకుని వరండాలో నెమ్మదిగా వెళ్ళి మెట్లు దిగుతోంది. ఎత్తుపొట్టి ఆడదని తెలిసిపోయింది. ప్రభాకరానికి. చప్పుడు చెయ్యకుండా వెంబడించాడు.

ఆవ్యక్తి నేరుగా తోటలోకి వెళ్ళింది. అంత చీకట్లోనూ అక్కడొకమగమనిషి నిలబడిఉన్నట్టు కనిపించింది ప్రభాకరరావుకి. కాని ఎంత కన్ను పొడుచుకున్నా ముఖం స్పష్టంగా కనబడడంలేదు.

నేరుగా ఆమనిషి దగ్గరకు వెళ్ళి అతని చేతిలో ఏదో పడేసి:

"ఇవ్వాల్టి కింతే విశ్వం, తర్వాతెప్పుడయినా చూద్దాం. అయినా నీకెంతిచ్చినా చాలడం లేదు. వస్తామరి." అని అతని తల వంచి పెదిమలుకలిపి గిరుక్కున వెనక్కి తిరిగింది.

ఆమెకన్న ముందుగామెట్లెక్కాడు ప్రభాకరరావు. గది తలుపులు ఒక్కొక్కటే తోశాడు. ఒకటిమటుకు తీసుంది. అది శైలజ గది!

• • •

మిత్రు లిద్దరూ కలిసి చదరంగం ఆడుతున్నారు హాలులో కూర్చుని. రాత్రి జరిగిన విషయం మనస్సులో తిరుగుతోంది. ప్రభాకరానికి కాశీపతికి చెప్పటమా, మానటమా అని ఆలోచిస్తున్నాడు.

"శైలజ ఉందా కాశీపతిగారూ?" అంటూ ఒకతను లోపలికొచ్చాడు. ఇద్దరూ తలెత్తారు.

షుమారుగా పాతికేళ్ళుంటాయి. మనిషి చాలా అందగాడని చెప్పక తప్పదు. ఆటలాడటం వలన కండలు తిరిగిన శరీరం, దానిమీద ఖరీదయిన డ్రస్సు ఇదీ సూక్ష్మంగా అతని రూపం.

"పైన ఉందేమో చూడండి" అన్నాడు కాశీపతి.

అతను హుషారుగా పైకి వెళ్ళిపోయాడు.

"ఇతనెవరు?" అడిగాడు ప్రభాకరం ఉండబట్టలేక.

"కాశీపతి చెప్పటం ఇష్టంలేనట్టు ముఖం కొద్దిగా చిట్లించి "పేరు మా శైలజకి క్లాసుమేటు. పేరు విశ్వనాథ్. ఆస్తి ఆట్సే లేకపోయినా ఆడంబరంగా బతుకుతాడు" అని మళ్ళీ ఆటలో పడ్డాడు.

ప్రభాకరం అతని పేరు విని ఉలిక్కిపడ్డాడు. ఒకసారి వెడుతున్న విశ్వంకేసి చూశాడు.

అరగంట గడిచింది.

చెప్పులు చప్పుడు చేసుకుంటూ రాధా, విశ్వం కలిసి మెట్లు దిగారు.

"శైలజగారు లేరా పైన?" అనడిగాడు నవ్వుతూ ప్రభాకరం.

ఆ ప్రశ్న అడిగేందుకు నువ్వెవడివన్నట్టు చూసి "లేదు" అన్నాడు విశ్వం.

రాధమటుకు మాట్లాడలేదు. కోపమో, విసుగో అర్థం కాకుండా ముఖంపెట్టి విసురుగా బయటికి వెళ్ళిపోయింది. విశ్వంకూడ అనుసరించాడు.

సన్నగా నవ్వుకున్నాడు ప్రభాకరం.

పన్నెండు గంటలకి కారులో వచ్చింది శైలజ. అదే కారుకో కాస్త పనుందని చెప్పి ప్రభాకరం బయటికి వెళ్ళాడు.

• • •

మధ్యాహ్నం టిఫెన్ పూర్తిచేసుకుని శైలజ గదికి వెళ్ళి తలుపు తట్టాడు ప్రభాకరరావు. కేసు గెలిచిన ప్లీడరులాఉన్నాడు.

తలుపుతీసి అతన్ని చూసి తెల్లబోయింది శైలజ.

"మిమ్మల్ని డిసప్పాయింట్ చేసేందుకు క్షమించండి. మీతో మాట్లాడాలి కూర్చోండి" అన్నాడు సీరియస్‌గా.

"ఏవిషయం గురించి ?" అంది కొంచెం కటువుగా.

"చెపుతా, మీరు ముందు కూర్చోండి" అని జేబులోంచి రసీదొకటి తీసి "ఇది చూడండి అన్నాడు.

బిల్లు చూసి నిర్విణ్ణురాలయింది శైలజ.

"మోసం, అంతా మోసం" అంటూ అరిచింది.

"మిస్. శైలజా! అనవసరంగా మీ విషయాలలో జోక్యం కలిగించుకుంటున్నానని బాధపడకండి. మీ ఫాదర్ నామీదే ఈ విషయం వదిలేస్తున్నారు ... రాత్రి మీరు పదకొండు గంటలకి తోటలోకి వెళ్ళి చంద్రహారం మీ స్నేహితుడు ప్రియుడని అనను — విశ్వంకి ఇవ్వటం నా కళ్ళతో చూశాను. అదిమీరు ఓ ట్రించినా అతను ఆనగాని 'ప్యారీలాల్' షాపులో అమ్మేస్తున్న రసీదుంది బుజువుకి. ఏమంటారు?" అన్నాడు చిలిపిగా నవ్వుతూ.

శైలజ కృంగిపోయింది. ముఖం చేతుల్లో కప్పుకుని కూర్చుంది కాసేపు. అంత లందమయిన మనిషి ఏడుస్తోందేమోనని ఖంగారు పడ్డాడతను. చివరికి:

"చూడండి ప్రభాకరంగారు, ఈ రహస్యం బయటికి రానీయకండి — నాన్నగారికి తెలిస్తే విశ్వంమీద ఉన్న గౌరవం పోతుందాయనకి. అలాఅయితే నాకిక చావుతప్ప వేరే మార్గంలేదు. నా చావుమీరు కోరకపోతే దయచేసి ఇది బయటికి




రానీయకండి. ఏం చేయమంటే అది చేస్తాను'' అంది దీనంగా.

ప్రభాకర్రావు జాలి పడ్డాడు. "అలాగేలెండి" అంటూ లేచి నిలబడ్డాడు.

ఇంతలో తలుపు తోసుకుని విశ్వం లోపలి కొచ్చాడు. శైలజతోపాటు గదిలో ఇంకోమనిషి ఉండటంతో ముఖం వెలవెలబోయిందతనికి.

"మన రహస్యం బయటపడిపోయింది విశ్వం" అంది శైలజ.

"ఏరహస్యం ?"

"అదే, రాత్రి చంద్రహారం విషయం"

"చంద్రహారం ?ఆదెప్పుడు ?"

శైలజకి విసుగు బుట్టిందికాబోలు "తెలియ నట్టు నటించకు విశ్వం. రాత్రి నీకు తోటలో నేనిచ్చిన చంద్రహారం విషయం" అంది:

విశ్వం తెల్లబోయాడు.

"నువ్వు నాకు — చంద్రహారం — రాత్రి ఇచ్చావా ?" అన్నాడు.

శైలజ నిర్విణ్ణురాలై అతనివంక చూసింది. ప్రభాకర్రావుకి అనుకోని ఈ అవాంతరం ఆశ్చర్యం కలిగించింది.

"మీ రొక్కసారి నాతోరండి విశ్వనాథం గారు" అంటూ అతన్ని బలవంతాన బయటికి లాక్కుపోయాడు.

"శైలజ తను చంద్రహారం మీకిచ్చాననిఒప్పు కుంది. పైగా, రాత్రి పదకొండు గంటలకి తోటలో ఆవిడ మీకు చంద్రహారం ఇవ్వటం నేను స్వయంగా చూశాను. దాన్ని మీరు కాదన లేరు" అన్నాడు.

"పొరపాటు సార్, రాత్రి నేనసలు తోటలోకి వెళ్ళలేదు. నేను శైలజని డబ్బు అడిగినమాట వాస్తవమే. మేం సాధారణంగా ఆ తోటలో కలుసుకోవటమూ అలవాటే. కానీ, నా మన సాక్షిగా చెపుతున్నాను. రాత్రిమటుకు నేను తోటలోకి వెళ్ళలేదు. చంద్రహారం విషయం అసలు తెలియదు" అన్నాడు.

ప్రభాకర్రావుకి మతిపోయింది. కేసంతా తేలి పోయిందని క్షణంక్రితం సంతోషించాడు!

"మరి మీరు రాత్రి ఎక్కడున్నారో చెప్ప గలరా ?" అడిగాడు.

"చెప్పటం అంత అవసరమా ?"

"అదంతా నీకనవసరం. స్వయంగా మీకిచ్చా నని శైలజ చెప్పింది. ఇవ్వడం నేను చూశాను. కాబట్టి మీ నిర్దోషిత్వాన్ని ఋజువు పర్చుకోవా లంటే రాత్రి మీరెక్కడున్నది చెప్పక తప్పదు."

విశ్వనాథం కాసేపు తటపటాయించి "రహ స్యంగా ఉంచగలరా ?" అన్నాడు.

"మాట ఇస్తున్నాను."

"రాధగదిలో ఉన్నాను."

పిడుగుపడ్డట్టు ఉలిక్కి పడ్డాడు ప్రభాకరం.

"అంటే మీ ఉద్దేశం ?" అరిచాడు.

"ఇంతకన్నా విడమర్చి ఎలా చెప్పాలో నాకు తెలియదు. ఇన్నాళ్ళు రాధంటే నాకు భయంగా వుండేది. రెండురోజుల్నుంచీ అదికాస్తా పోయింది. డబ్బు అదీ సర్దటం వలన నాకా అవసరం లేకపోయింది. కావాలంటే నేనిక్కడనే వుంటాను. మీరు రాధని అడగండి" ప్రభాకరం యిక అక్కడ నిలవ లేక పోయాడు నేరుగా తనగదికి వెళ్ళిపోయాడు.

చంద్రహారం విశ్వనాథం అమ్మినట్టు దొంగ రసీదు చూపించి శైలజ దగ్గర రహస్యం బయట పెట్టించాడు. కాని అది అడ్డంతిరిగి మరింత జటిలమయింది. మరి శైలజ హారం ఎవరికిచ్చి నట్టు ?

"మా శనబాబుగారు మిమ్మల్ని సినిమాకి రమ్మంటున్నారండి."అని సర్వెంటు పిలవటంతో బాహ్యప్రపంచంలో పడ్డాడు.

గుమ్మంలోనిలబడ్డ అతన్ని చూడగానే ప్రభా కర రావు ముఖం వికసించింది.

"నీపేరేమిటి ?"

"రంగడండి"

"పాంటు, చొక్కా మంచివ్వేశావే! కుట్టిం చావా ?"

"విశ్వంగారు ఇచ్చారండి.అప్పుడప్పుడు"... అని ఏమనుకున్నాడో ఏమో ఆపేసి" అయ్యగారు పిలుస్తున్నారండి" అన్నాడు.

ప్రభాకరంకి కొండంత హుషారొచ్చింది.

"చూడు రంగడూ, నీకు జైలుకి వెళ్ళటం ఇష్టంలేదనుకుంటా" అన్నాడు సీరియస్‌గా.

వాడు తెల్లపోయాడు" అదేమిటిబాబూ, ఎవ రికి ఉంటుందండి ?" అన్నాడు.

"అందుకనేరాత్రి నీకు శైలజమ్మగారిచ్చిన చంద్రహారం తీసుకొచ్చి భద్రంగా నాకివ్వాలి. గంటలోపల ఆపని చేయకపోయావా చేతులకి అరదండాలు తగిలిస్తాను. నేను మీ అయ్యగారి స్నేహితుడ్నికాదు. పోలీసు సి. ఐ. డి. ని." గంభీ రంగా అబద్ధం ఆడేశాడు.

వాడు అదిరిపోయాడు. అమాంతం ప్రభా కరం కాళ్ళమీదపడి :

"తప్పయిపోయింది బాబయ్యా, అసలు నాకు తెలియదండి. ఆ అమ్మాయిగారే పట్టుకొచ్చి అది నాచేతిలోపడేసి "ఇంతేలే విశ్వం" అంటూ ఏమేమిటో అన్నారండి. నేను గమ్మునున్నానండి. తరువాత అర్థమయిందండి నాకు. ఆయనలాగే ఉండటంవలన నేనే ఆయననుకున్నారని . . . ఇప్పుడే పట్టుకొస్తాను. సెమించండి బాబుగారు" ఏడుపు ప్రారంభించాడు.

"పరవాలేదులే, పట్టుకురా. ఆవిడ, పొర పాటున చేసిందలా. ఇంతకీ రాత్రి పదకొండు గంటలకి నువ్వక్కడ ఉన్నావెందుకు ?" అనడి గాడు.

వాడు కాసేపు తటపటాయించి, "ఎవ్వరికీ చెప్పనంటే చెపుతాబాబూ" అన్నాడు.

"చెప్పనులే." అన్నాడు నవ్వుతూ.

"రాధమ్మగారికోసరమండి."

రెండోషాక్ తిన్నాడు! "అంటే ?"

"రోజూ ఆవిడ నన్ను తోటలో కలుసుకుంటా రండి" అన్నాడు సిగ్గుపడుతూ.

ప్రభాకరరావుకి నిజంగా మతిపోయిందనిపిం చింది.

"సర్లే! ముందా చంద్రహారం పట్టుకురా" అన్నాడు విసుగ్గా.

వాడు వెళ్ళిపోయి పావుగంటలో హారం ప్రభా కరంచేతుల్లో పెట్టాడు.

తృప్తిగా నిట్టూర్చాడు ప్రభాకరం. మొదటి కేసు నెగ్గాడు.

• • •

"ఇదుగో బ్రదర్, నీ చంద్రహారం,మొత్తం మీద గెలిచాను" అంటూ గొలుసు కాశీపతి చేతిలో పెట్టాడు.

అతని ఆనందానికి అంతులేదు.

"ఎలా దొరికింది? ఎవరు తీశారు ?" ప్రశ్నలు కురిపించాడు.

ఏంచెపుతాడు. కదిపితే ఇద్దరు చెల్లెళ్ళ పతనగాథ బయటపడుతుంది! అందుకని చిన్నగా నవ్వి.

"ఎవరైతే నీకెందుకు కాశీ, నీ వస్తువు నీకు దక్కింది. నీ పరువు దక్కింది. అంతేచాలు" అన్నాడు.

"ఆల్‌రైట్, నావాగ్దానంప్రకారం నీవిషయం మర్చిపోను ప్రభాకర్, మా చెల్లెళ్ళలో ఎవరైనా సరే — నేను ఒప్పిస్తాను" అన్నాడు హుషారుగా.

ప్రభాకరం లోపల్లోపలే బాధపడ్డాడు అతని అమాయకత్వానికి. ఎవరిని చేసుకుంటాడు. శైలజా. . . రాధా. . . ఎవరైనా ఒకటే. ఇద్దరివీ గాడితప్పిన జీవితాలే!


ఏజంట్లు కావలెను

క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయడానికి

100 కొత్తడిజైనులు, ప్రతివారి అభిరుచికి తగినవి. తృప్తికరమైన లావాదేవీలు, ఆకర్షణీయమైన కమిషన్, సులభమైన షరతులు

ఏజన్సీ వివరములకు నేడే వ్రాయండి.

జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

**EMPIRE CALENDAR MFG., CO.**

POST BOX NO. 6734, (A.W.) CALCUTTA-7.